

బీఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని చెన్నయపల్లి తాండలో బుధవారం సీసీ రోడ్ మరియు గ్రామ పంచాయతీ భవనముకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. పాలనసౌలభ్యం కోసం తాండలను గ్రామపంచాయతీ లుగా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సీఎం సహాయనిధి 9 చెక్కులకు సంబంధించిన నాలుగు లక్షల 86 వేల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలోజడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఉప్పరిగోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, సీనియర్ నాయకులు బాలవర్ధన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 గురువారం 13 జూలై 2023

జూనియర్ సివిల్ జడ్జి కుటుంబసభ్యులపై బీఆర్ఎస్ నాయకుల దాడి

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో మహబూబ్ నగర్ తాండూర్ వెళ్లే ప్రధాన రహదారిపై బుధవారం టీపీసీసీ రేవంత్ రెడ్డి ఉచిత కరెంటుపై చేసిన అనుచిత వ్యాఖ్యల నిరసిస్తూ, బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కోస్గి నుండి జూనియర్ సివిల్ జడ్జ్ కుటుంబ సభ్యులు అనారోగ్య కారణంగా హాస్పిటల్ కు వెళ్తున్నామని, దారి ఇవ్వమని ధర్నా నిర్వహిస్తున్న నాయకులను అడిగామని, వాళ్ల దారి ఇవ్వక కారులో ప్రయాణిస్తున్న జడ్జి భర్త పై, సివిల్ లో ఉన్న కానిస్టేబుల్ పై దాడి చేసి, గాయపరిచారని వారు తెలిపారు.


రైతన్న ఆశ నిరాశేనా ?

- ఖరీఫ్‌కు కష్టాలేనా ..
- వర్షాలు రాక వరి సాగక..
- సోనామసూరికి దాటిపోయిన సమయం
- జూలై వచ్చినా అదను కాని పొలాలు
- వానాకాలంలోనూ తగ్గని ఉష్ణోగ్రతలు
- తాజా వర్ష సూచనతో రైతుల్లో ఆశలు



నవతెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జూలై వచ్చినా పంటల సాగుకు సరిపడా వర్షాలు లేవు. ఉష్ణోగ్రతలు ఏమాత్రం తగ్గడం లేదు. దీంతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది. అసలు ఈ ఏడాది ఖరీఫ్ లో వరి పంట సాధ్యమేనా అన్న ఆందోళన కర పరిస్థితులు నెలకొన్నాయి. రైతన్న నెల రోజులుగా ఆకాశం వైపు చూస్తూ ఏరోజుకారోజు వీడుతున్న మబ్బులు చూసి నీరసపడుతున్నాడు. తొలకరి జల్లులు మినహా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ వర్షం కురిసిన దాఖలా లేదు. ఏప్రిల్ నుంచి ఎండలు మండుతున్నాయి. వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం సహజమే కానీ జూన్, జూలై నెలల్లో కూడా ఎండ తీవ్రత అదే స్థాయిలో ఉండటంతో ఖరీఫ్ సాగుపై నీలినీడలు అలుముకున్నాయి. సాధారణంగా రోహిణీకార్తె ప్రారంభమైన తర్వాత వర్షాలు కురవడం, జొన్నలు మక్కా కంది పెసర, వంటి పునాస పంటలు సాగు చేస్తారు. ఇందులో ముఖ్యంగా వరి పంటను అత్యధికంగా సాగు చేస్తారు. కానీ ఈ ఏడాది పునాస సాగు మచ్చుకైనా కానరావడం లేదు. అక్కడక్కడా కొద్ది మేర సాగు చేసినా ఆ పంటలను బతికించుకోవడం కష్టంగా మారింది. గత నాలుగు సంవత్సరాలు కాలంలో తక్కువ వర్షపాతం పడింది ఈ సంవత్సరంలోనే. ఫలితంగా జూన్‌లో ఖరీఫ్ సాగు 50 శాతానికి మించలేదు.



అనేక పంటలపై వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా వరి జూన్ మొదటి వారంలోనే సాగు చేయాలి. 40 రోజులు దాటి నా ఓరి నారుమల్లు సిద్ధం కాలేదు. వ్యవసాయ అధికారులు మాత్రం తక్కువ రోజులలో దిగుబడి వచ్చే వరి పంటను మాత్రమే సాగు చేయాలని చెబుతున్నారు. సోనామసూరి కాదని హంస సాగు చేస్తే దిగుబడి తగ్గి పెట్టుబడి పెరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక వరి పంట పక్కన పెడితే పత్తి పరిస్థితి అలాగే ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వరి 6 లక్షల ఎకరాలు సాగు అవుతే పత్తి ఎనిమిది లక్షలు లేఖలో సాగుతుంది. అత్యధికంగా సాగయ్యే వరి పత్తి పంట లకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. ఇప్పటి వరకు శ్రీశైలం జూరాల కోయిల్ సాగర్ నెట్టెంపాడు బీమా ప్రాజెక్టులకు నీళ్ల రాలేదు. దీంతో పంటలు పండించాలంటే కష్టంగా ఉందని రైతులు అన్నారు.

పంటకు పురిటిలోనే కష్టాలు తప్పడం లేదు. జూన్ మొదటి వారంలో మొదలైన ఖరీఫ్ జులై వచ్చి పది రోజులు అయిన వర్షాలు రావడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధాన సాగు వరి పంట. ఆశించిన స్థాయిలో వరి సాగు కావాలంటే వర్షాలు వచ్చి వరదలు పారాలి. శ్రీశైలం జూరాలతో పాటు పెద్ద చెరువులు నిండాలి. అప్పుడే వరి పంట ఆశించిన స్థాయిలో సాగు అవుతుంది. ఇప్పుడు వర్షాలు కురిసిన సోనా మసూరి పంటకు సమయం దాటిపోయింది. ఇక హంస పంట సాగు చేస్తే రైతన్నకు గిట్టుబాటు కాదు. పత్తి కంది పంటలకు సైతం ప్రారంభంలో వర్షాలు లేక సాగు తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వర్షాలు ఆలస్యం అయితే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి.

రైతులకు అవగాహన కల్పించాలి

ప్రకృతి విపత్తులు వచ్చిన వర్షాభావ పరిస్థితులు నెలకొన్న రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలి. వర్షం ఆలస్యమైతే జూన్ నెలలో వేయాల్సిన విత్తనాలు వేయరాదు. ఇందుకోసం రైతులను అవగాహన కల్పించి వర్షాభావ పరిస్థితుల్లో నెలకొన్న వాతావరణ పరిశీలించి ఏ పంటలు సాగు చేయాలో చెప్పాలి. ముఖ్యంగా వరి సాగుకు ప్రత్యామ్నాయంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరుతున్నాం,

బాల్‌రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగర్ కర్నూల్

స్కూల్ స్వీపర్ల సమస్య పరిష్కరించాలి

- కళ్లకు గంతలు కట్టుకొని స్కూల్ స్వీపర్ల నిరసన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని స్కూల్ స్వీపర్లు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. బుధవారం స్కూల్ స్వీపర్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 15వ రోజులు చేరింది. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి చంద్ర నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ స్వీపర్ల సమస్యను పరిష్కరించే వరకు అనేక రకాలుగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్ల పరిష్కరించే వరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. అన్ని ప్రజా ఉద్యోగ కార్మిక సంఘాల విద్యార్థి సంఘాల సహకారం తీసుకొని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఘటన వనపర్తి జిల్లా అధ్యక్షులు బాల గౌడ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ చిన్నమ్మ వెంకటయ్య గౌడ నాగమణి మహమూద్ అలీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

14న మౌన ప్రదర్శన ర్యాలీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై అమానుషంగా దాడులు చేస్తున్నారని, వారికి రక్షణ కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కల్వరి ఎంబీ చైర్మన్ పాస్టర్ ఎస్.వరప్రసాద్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్లో మత స్వేచ్ఛను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని, పలువురు హత్యకు గురయ్యారని, 500 చర్చిలను. 10వేల ఇళ్లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వేలాది మంది క్రైస్తవులు తమ కుటుంబాలకు దూరంగా ఉన్నారని, శరణార్థులు దయనీస్థితిలో ఉన్నట్లు తెలిపారు. మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 14వ తేదిన జిల్లా కేంద్రంలో శాంతియుతంగా మౌన ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంబీ చర్చి ప్రాంగణం నుంచి ఈ ర్యాలీ ప్రారంభమై పాతబస్టాండ్. క్లాక్ టవర్, అశోక్టాకీస్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, న్యూటౌన్, రైల్వే స్టేషన్ చౌరస్తా, ఎర్ర సత్యం చౌరస్తా మీదుగా తెలంగాణ చౌరస్తాలో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, అక్కడి నుంచి ఎంబీసీ వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో ఉమ్మడి జిల్లాలోని క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో ఎంబీసీ వైస్ చైర్మన్ బీఐ జాకబ్, కార్యదర్శి జేఐ. డేవిడ్, కోశాధికారి టీఏ, స్టీఫెన్, ఎస్. ప్రేమ్ రాజ్, శ్యాంకుమార్ పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికై బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో విద్యాసంస్థలు బంద్ విజయవంతం అయ్యిందని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంటర్ కళాశాలలు మరియు పాఠశాలలు బంద్ చేశామన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మెస్ ,కాస్మోటిక్ చార్జీలు పెంచాలి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులర్ డి.ఈ.ఓ.లను, ఎం.ఈ.ఓ. లను, పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చెయ్యాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మన ఊరు - మన బడి పథకంలో చేర్చి త్వరితగతిన అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వ బడుల్లో పెండింగ్‌లో ఉన్న పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్లను వెంటనే అందించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం - 2020 రద్దుకై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు అధ్యక్షుడు లక్ష్మణ్ ,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు మరుతి , విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ రద్దు కోసం జిల్లా సదస్సు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నూతన పెన్షన్ రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య వేదిక జాయింట్ ఫోరమ్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓపిఎస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 5 గం. లకు స్థానిక తెలంగాణ చౌరస్తా లోని రెడ్ క్రాస్ బిల్డింగ్ లో జరుగుతుందని,ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా యూటీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాని కార్యదర్శి చావారవి, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సౌత్ సెంట్రల్ జోనల్ కార్యదర్శి జి. తిరుపతయ్య పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఉద్యోగులు అధిక సంఖ్యలో సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. వెంకటేష్, కె. రవికుమార్, సౌత్ సెంట్రల్ రైల్వే ముజ్దూర్ యూనియన్ కార్యదర్శి జానకిరామయ్య, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదిత్య, ఎస్. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహమూద్, నవీన్, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు రాజేశ్వర్,సత్యనారాయణ,బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియానాయకులు రవికుమార్, విజయకుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



రాజాపూర్ : రాజపూర్ మండలంలోని సింగమ్మగూడ తండా గ్రామ పంచాయతీలో హెంలానాయక్ తండాకు చెందిన సభవత్. సజ్జి బాయి(60) అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాందినర్సింహ నాయక్, గ్రామ అధ్యక్షులు రంజిత్ నాయక్, వాల్యా నాయక్ నరేష్ నాయక్, రఘునాయక్, నార్య నాయక్, చిన్న, రెడ్యా నాయక్, శ్రీనివాసులు నాయక్, మంజ్యా నాయక్, సురేష్ నాయక్, బాల్కోటి నాయక్, పార్టీ నాయకులు తండావాసులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు జిల్లా పరిషత్ ఉద్యోగుల మద్దతు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఈరోజు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ మహబూబ్ నగర్ జరిగిన సమావేశంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మినిస్టీరియల్ స్టాఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాత పెన్షన్స్ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు సమావేశంలో ప్రకటించారు. అందరికీ పెన్షన్ ఉంటేనే భవిష్యత్తులో ఉద్యోగులకు భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ వివిధ రంగాలలో రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగులకు వస్తున్నటువంటి పిన్షన్ గురించి వివరించారు. జూలై 30వ తేదీన మహబూబ్‌నగర్ లో జరుగు సమావేశం గురించి వివరించారు. ప్రధాన కార్యదర్శి కే ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ పెన్షన్ అనేది బిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని తెలిపారు. .ఈ కార్యక్రమంలో మినీ సీరియల్ స్టాఫ్ ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, శ్రీహరి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, హరిచంద్ర రెడ్డి, జిల్లా పరిషత్ క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్, టీఎస్‌సీపిఎస్ఇ యూ కోశాధికారి రాఘవేంద్ర , అసోసియేట్ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, జిల్లా బాధ్యులు రాఘవేందర్ రెడ్డి, ఇనాయత్ ,బాలరాజ్, యాదగిరి, రాధిక , అరుణ మాధురి,పాల్గొన్నారు

నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రం ఎర్రకుంట సమీపంలోని బాదెషా బౌలి దగ్గర గల హజ్రత్ బర్హానే బాదెషా రహమతుల్లా అలై దర్గా 253వ ఉర్సు ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయని దర్గా ముతవల్లి డాక్టర్ గయాజ్ పాషా ఖాద్రీ హకం షర్ఫీ తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నేడు రాత్రి 9 గంటలకు దర్గాలో గుస్లెషరీఫ్ (జలాభిషేకం) అనంతరం ఫైజానే అవులియా ధార్మిక సదస్సు (సెమినార్) ఉంటుందని, పలువురు మతపెద్దలు పాల్గొని ధార్మిక సందేశాలు ఇస్తారని తెలిపారు. దర్గా ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన గంధోత్సవాన్ని ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు గంధోత్సవ ఊరేగింపు మక్కా మజీద్ నుంచి ప్రారంభమై క్లాక్టవర్, పాన్ చౌరస్తా, లైబ్రరీ మీదుగా దర్గా వరకు చేరుకుంటుందని, అనంతరం దర్గాలో పూలు, చాదర్లు సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు అందజేస్తామని, అదే రోజు రాత్రి 10 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందన్నారు. 15న జష్నె చిరాగా (దీపారాధన) వేడుకలతోపాటు కుల్ హింద్ ముషాయిరా (ఆల్ ఇండియా కవి సమ్మేళనం) కార్యక్రమం, 16వ తేదీన ఉదయం 9 గంటలకు ఫాతేహా-ఖత్మే ఖురాన్ తో దర్గా ఉర్సు వేడుకలు ముగుస్తాయని తెలిపారు. ఉర్సు వేడుకల్లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న టిఆర్ఎస్

- ముక్కు నేలకు రాసి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అవసరం లేదని మూడు గంటలు ఇస్తే చాలని పేర్కొంటూ తన అసలు వైఖరిని బయటపెట్టి అమెరికాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులపై విషం కక్కాడని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. నాడు గురువు చంద్రబాబు, నేడు శిష్యుడు రేవంత్ రెడ్డి తమ రైతు వ్యతిరేక బుద్ధిని బయటపెట్టుకున్నారని మంత్రి దుయ్యబట్టారు. తక్షణమే రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి తెలంగాణ రైతంగానికి క్షమాపణలు చెప్పకుంటే వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రైతులను అవమానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవహార శైలికి నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ ధర్నాకు హాజరై రైతులు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ విధానాలపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు...స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ వల్ల రైతుకు ఎన్నడు ప్రయోజనం చేకూరలేదని.. వారి పాలనలో కరెంటు లేక రైతు ఆగమయిండని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పగటిపూట మూడు గంటలు రాత్రిపూట మూడు గంటలు మాత్రమే కరెంటు ఇచ్చి అన్నదాత ఆగమయ్యేలా చేశారని విమర్శించారు. పెయిడ్ ప్రమోషన్ ద్వారా రేవంత్ రెడ్డి పబ్లిసిటీ పొందుతున్నాడని కానీ ప్రజల్లో మాత్రం ఆయన పట్ల ఆయన ప్రజా వ్యతిరేక విధానాల పట్ల తీవ్రమైన ఆగ్రహం ఉందన్నారు. రేవంత్ రైతు వ్యతిరేక విధానాలపై ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నరు. కర్ణాటకలో మోటర్లకు మీటర్లు పెట్టినా.. సీఎం కేసీఆర్ మాత్రం ఒప్పుకోలేదని... తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు రైతులకు ఉచిత విద్యుత్ ఆపే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా పేర్కొన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచితంగా సరఫరా అవుతున్న 24 గంటల కరెంటు వద్దన్నందుకు రేవంత్ రెడ్డి చెంపలు వేసుకుని ముక్కు నేలకు రాసి రైతులందరికీ క్షమాపణ చెప్పాలని లేదంటే వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు..ఈకార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా రైతు బంధు సమన్వయ కమిటీ చైర్మన్ గోపాల్ యాదవ్, డీసీసీబీ ఇంచార్జి చైర్మన్ వెంకటయ్య, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ , జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

గండీడ్ : మండల కేంద్రంలో బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత 24 గంటల కరెంటు పై అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ,కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు.అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,రామచంద్రారెడ్డి, ఉప్పరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : వ్యవసాయానికి 8 గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని అన్న టీపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వాక్యాలపై బిఆర్ఎస్ నాయకులు బగ్గుమన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని టిపిసిసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి , ఎంపిటిసి గూళ్ళ చెన్నయ్య ,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,నాయకులు రాజేశ్వర్, బాలవర్ధన్ రెడ్డి, అశోక్ రెడ్డి,సాబెర్, వెంకటయ్య వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : రైతుల సంక్షేమం కోసం ఏనాడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పని చేయలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్తు సర్ఫ ర చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు ఉచిత విద్యుత్ మూడు గంటలు ఇస్తే సరిపోతుంది చెప్పడం రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని తేలిపోయిందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపుమేరకు మండల కేంద్రంలోని జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ నాయకులతో కలిసి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో బిఆర్, ఎస్ మండల అధ్యక్షులు పాండుయాదవ్ సర్పం చుల సంఘంం మండల అధ్యక్షులు జంగారెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనువాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి నారాయణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,, శ్రీనువాసులు, గోపాల్ రెడ్డి, నిరంజన్, మల్లయ్య,మల్లేష్,తిరుపతి నాయక్ వసంత రమేష్ నాయక్ జిల్లా, నాయకులు సుధాబాల్ రెడ్డి,శ్రీనివాస్ గుప్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి రామకృష్ణ,శ్రీనివాసులు, మాత్యనాయక్, గోపాల్ నాయక్,గంజిశేఖర్,కుమార్,పాల్గొన్నారు.

ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ పార్టీ అని మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి

మహమ్మదాబాద్ : రైతుల గురించి ఆలోచించినా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ అన్నారు. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి సూచన మేరకు మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం, 24 గంటల కరెంటు అనేది కేసీఆర్ స్వలాభాల గురించి మాట్లాడుతున్నారు. 10 సంవత్సరాల అధికార



బిఆర్ఎస్ పార్టీ పాలనలో 24 గంటల ఉచిత కరాటే ఇస్తామన్న బిఆర్ఎస్ ప్రభుత్వం 12 గంటల కరెంటు మాత్రమే ఇస్తుందన్నారు. మిగీత 12 గంటల కరెంటు ఎటు పోతుంది అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాధారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి, నాయకులు ముకుంద, నాగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, మై భయ్యా, భాష, కొత్త నారాయణ పాల్గొన్నారు.

మిడ్జిల్ : రైతుల కష్టాలు తెలుసుకొని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఉచి తంగా నాణ్యమైన విద్యుత్తు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యుత్ కోతలు నిరసిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఆందోళన చేయడం సిగ్గుచేటని తెలిపారు. ఉచిత కరెంటు 24 గంటలు ఇస్తున్నామని మాటలు చెబుతున్నారే తప్ప 24 గంటలు కరెంటు ఎక్కడ ఇస్తున్నారు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు మల్లికార్జురెడ్డి, మల్లయ్య ఉస్మాన్, జంగీర్ తదితులున్నారు పాల్గొన్నారు.

కోనలేం..తినలేం

- పెరుగుతున్న కూరగాయల ధరలు.
- కిలో కొనేవారు పావు కిలోతో సరి ?
- ధరలు పెరగడంతో.. వ్యాపారస్తులు వెలవెల
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ - బాలానగర్

నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయలు కూడా ఒక భాగమేనని వినియోగదారులు అంటున్నారు. బాలానగర్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే సంతకు వేలాదిమంది జనం వస్తుంటారు. బీహార్ .రాజస్థాన్ .ఒరిస్సా .కర్ణాటక. తమిళనాడు పలు ప్రాంతాలకు చెందిన కార్మికులు ఇక్కడ పరిశ్రమలలో కోళ్లఫారాలలో పనులు నిర్వహిస్తుంటారు. తప్పనిసరి కూరగాయల కొనాలనుకుంటే కిలో టమాట వంద రూపాయలు మీ పచ్చిమిర్చి నూట ఎనభై రూపాయలు ఇలా చెప్పుకుంటూ పోతూ ప్రతి కూరగాయలకు ధరలు పెరగడంతో కొనేది ఎలా తినేది ఎలా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి సంవత్సరం జూన్ .జూలై నెలలో కూరగాయల ధరలు పెరుగుతుంటాయి. దీనికి కారణం వర్షాభావ పరిస్థితులేనని స్థానిక వ్యాపారులు తెలిపారు. ఇక్కడ తెచ్చే కూరగాయలన్నీ కర్నూల్ ప్రాంతం నుంచి జడ్చర్ల. మహబూబ్‌నగర్, షాద్‌నగర్ శంషాబాద్ మార్కెట్లకు రావటంతో మధ్య దళారులు కొనుగోలు చేసి ప్రజలకు విక్రయిస్తుంటారు. ఇదేమిటి అని ప్రశ్నించగా మేమేం చేయలేము మార్కెట్లో కంటే ఒక రూపాయి ఎక్కువ అమ్ముతున్నామని వ్యాపారస్తులు తెలిపారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు .ఈ తరహాలో దేశంలో రాష్ట్రంలో కూడా కూరగాయల ధరలు పెరగటంతో పప్పులు, ఉప్పుల ధరలు కూడా పెరుగుతున్నట్లు వినియోగదారులు తెలిపారు. దీంతో గా దత్తాంతరం లేక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉన్నదని వినియోగదారులు అంటున్నారు.

'జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి '



మహబూబ్ నగర్ : గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు సీనియర్ నాయకులు కే గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం పారిశుద్ధ్య కార్మికుల సమ్మె 7వరోజుకు చేరింది. మహబూబ్ నగర్ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం సమ్మె ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజుల నుంచి గ్రామపంచాయతీలలో పనిచేసే కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, ఐఎఫ్టియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట రాములు గ్రామపంచాయతీ కార్మికులు పాండు, నాగేష్, బాల నాగయ్య, వెంకటయ్య, వెంకట్ రాములు, ఉషనయ్య రమేష్, నాగప్ప, నాగేష్, కొండప్ప, జారిన, కృష్ణయ్య, మదిలేటి, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు మరియు సిఐటియు జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, గ్రామపంచాయతీ కార్మికులు పద్మ, సత్యమ్మ, చిన్నయ్య, వెంకటమ్మ , వివిధ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : గ్రామ పంచయతీ వర్కర్లకు కనీస వేతనం 20వేల రూపాయలు అమలు చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి , మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు గౌస్ మున్ననూర్ సర్పంచి జంగయ్య ,మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ,వార్డు సభ్యులు పర్వతాలు, ఉస్మాన్, మల్లికార్జున్ రెడ్డి ,సాయిలు , సత్యం గౌడ్, అశోక్, బీరప్ప, లక్ష్మారెడ్డి ,హరి ,జహంగీర్, గౌడ్ బంగారు, శివ, కృష్ణ, గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య, పెంటయ్య, యాదయ్య , భాగ్యమ్మ, రాములమ్మ, పాల్గొన్నారు.



'మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి'

నవ తెలంగాణ -వనపర్తి :
మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం 'ఛలో సీడీఎంఏ హైదరాబాద్' కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా కేంద్రం నుంచి దాదాపు 130మంది కార్మికులు మూడు బస్సుల్లో హైదరాబాద్ తరలిన కార్మికులకు జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అధికారంలోకి రాకముందు తెలంగాణలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అనే పదం ఉండదని చెప్పిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి 9ఏళ్ల గడిచినా ఇంతవరకు వారిని పర్మినెంట్ చేయలేదన్నారు. హైదరాబాద్ తరలిన వారిలో వనపర్తి జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు గడ్డం కురుమయ్య, పట్టణ నాయకులు యాదగిరి, బాలు, సురేందర్, శాంతయ్య, కుమార్, దేవమ్మ, పద్మమ్మ, సుజాత, వరలక్ష్మి ఉన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

వనపర్తి : జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అమరచింతలో దుబాయ్‌కుంట ప్రభుత్వ భూమిలో గత పది మాసాలుగా 500 మంది పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కారం చేయలేదన్నారు. వనపర్తి పట్టణంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పోరాటం ఫలితంగా ప్రభుత్వం దాదాపు 700 మందికి పట్టాలు ఇచ్చారన్నారు. నేటికీ హద్దులు చూపించలేదని విమర్శించారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి, ఆత్మకూరు, కొత్తకోట, కేతపల్లి, వెలగొండ, వెల్టూర్ గ్రామాలలో పేదలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారని, హద్దులు చూపించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 58 ద్వారా పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని చెప్పిన జిల్లాలో రెవెన్యూ అధికారులు కదలడం లేదని విమర్శించారు. రేషన్ కార్డులు అందలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, దళితులందరికీ దళిత బంధు రాలేదని తదితర సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.ఆంజనేయులు, బాల్‌రెడ్డి, జీఎస్.గోపి, ఏ.లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు దేవేందర్, ఎం.రాజు, ఆర్.ఎన్.రమేష్, మండ్ల కృష్ణయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లకు కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలి

వనపర్తి : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు రూ.27,000లు కనీస వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జెడ్పీ కార్యాలయం వద్ద స్వీపర్ల రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటికే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పది జిల్లాల్లో రిలే దీక్షలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. కొందరు స్వీపర్లకు నెల వేతనం రూ.1,623 ఇస్తున్నారన్నారు. కొందరికి రూ.4000 ఇస్తున్నారని విమర్శించారు. స్వీపర్లకు ఇస్తున్న రూ.623 నెల వేతనం, వృద్ధులకు ఇస్తున్న రూ.2000 కంటే తక్కువని విమర్శించారు. నెలకు 27వేల వేతనంతో పాటు, స్వీపర్ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలన్నారు. రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో ఆ కుటుంబం నుంచి మరొకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌కు బయలుదేరిన మున్సిపల్ కార్మికులు

కొత్తకోట : కొత్తకోట మున్సిపల్ కార్మికులు బుధవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదే0రారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు కే.వెంకటయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు నెలకు 26వేలు రూపాయలు ఇవ్వాలని వారు కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా 10లక్షలు ఇవ్వాలని, కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాలకు 30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కురుమన్న, నోవేళ్, డేవిడ్, బాలస్వామి, కొండన్న, రమేష్, శేఖరు, లక్ష్మి శిరీష, సుశీల, సరళ, సుగుణమ్మ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమానికి నిధులు కేటాయించాలి

ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో బుధవారం ఆవాజ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు బి.వెంకటేష్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి ఏర్పాటు చేయాలని, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేయాలని, నిరుద్యోగులకు స్ట్రీట్ వెండర్స్‌కు చిన్నచిన్న వృత్తులు చేసుకునేందుకు వారికి మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలు క్రిస్టియన్లపై అనేక రాష్ట్రాలలో దాడులు జరుగుతున్నాయని, దేశంలో వారికి స్వేచ్ఛ లేదని పేర్కొన్నారు. మతసామరస్యాన్ని కాపాడాలని రాబోయే రోజుల్లో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అమరచింత నూతన ఆవాస్ టౌన్ కమిటీ వేయడం జరిగింది. టౌన్ అధ్యక్షులుగా ఫయాజ్, కార్యదర్శి జాంగిర్ కమిటీ సభ్యులుగా అక్బర్, ఆసిఫ్ 11 మందితో నూతన కమిటీ వేయడం జరిగింది.

రైతు భీమకు దరఖాస్తు చేసుకోవాలి

రేవల్లి : మండలంలో ఉన్న ప్రతి రైతు 18 జూన్ 2023 పట్టా చేసుకొని కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చినవారు దరఖాస్తులు ఏఈఓ దగ్గర అప్లై చేసుకోగలరని, అదేవిధంగా 14 ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005 వరకు (18–59) సంవత్సరాల వయస్సు వారు ఇప్పటి వరకు రైతు భీమా చేసుకోని వారు అర్హులని దరఖాస్తుకు కావలసిన పత్రాలు, రైతు భీమా దరఖాస్తు ఫారం, పట్ట పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లతో స్వయంగా రైతు మాత్రమే వచ్చి సంబంధించిన పత్రాలు ఏఈఓకి దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. రైతు బదులుగా వేరే వారు వస్తే దరఖాస్తు చేయబడదని తెలియపరిచారు. చివరి తేది 5 ఆగస్టు 2022 ఈ తేది తర్వాత రైతు భీమా దరఖాస్తులు తీసుకోబడవు అగ్రికల్చర్‌ఆఫీసర్ అనిల్ కుమార్ తెలిపారు.

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండల పరిధిలోని రైతులు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన వారు ఈ నెల18 లోపల అర్హులైన రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్ కోరారు. రైతులు 18 నుంచి 59 సంవత్సరాల లోపు ఉన్న రైతులు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారంతోపాటు, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జత చేసి వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని తెలిపారు.

గొర్రెల షెడ్డు కోసం వినతి

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో గొర్రెల షెడ్డు కోసం గొర్రెల కాపర్లు బుధవారం మండల తాసిల్దార్ ఫేక్ చాంద్ పాషాకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గొర్రెల కాపర్లు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సర్వే నెంబర్ 658 నందు గతంలో గొర్రెల షెడ్డు నిర్మితమై ఉండేది. అందులో గొర్రెలకు చాలా కాలం పాటు చికిత్స కూడా జరిగినది, అయితే కొంతకాలం క్రితం షెడ్డు శిథిలావస్థకు చేరిందని, అయితే అప్పట్లో మేము తాసిల్దార్‌కు ఫిర్యాదు చేసి నిలుపుదల చేశాము, కానీ ఇప్పుడు ప్రస్తుతం యాదవ కమ్యూనిటీ భవన నిర్మించ తలపెట్టారన్నారు. కావున అట్టి నిర్మాణం నిలుపుదల చేసి గొర్రెల షెడ్డుకు సంబంధించిన స్థలం కాబట్టి ఇది గొర్రెల దావఖానగా పేరుగాంచిందని, ఇటి ప్రదేశంలో భవిష్యత్తులో గొర్రెల షెడ్డును నిర్మించి గొర్రెలకు చికిత్సకు ఉపయోగం కోసం షెడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఇటి కార్యక్రమంలో గొర్రెల కాపరులు కురువ గోవర్దన్, సాయిలు, కురువ రఘు, గోపి, బీరప్ప, రాజన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్ గౌడుకు సన్మానం

పెబ్బేరు : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను పెబ్బేరు మండల గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం ఉదయం మంత్రి జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ చౌరస్తాలో గౌడ సమ్మేళనానికి వెళ్తున్న శ్రీనివాస్‌గౌడ్‌ను పెబ్బేరు బైపాస్ చౌరస్తాలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ సూగూరు రాజశేఖర్‌గౌడ్, పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్‌గౌడ్, పెబ్బేరు మూడో వార్డు కౌన్సిలర్ పార్వతి మహేందర్‌గౌడ్, పెబ్బేరు పట్టణ మహిళా సమైక్య అధ్యక్షురాలు అక్కల జ్యోతి దామోదర్‌గౌడ్, వెంకటాపురం రవీందర్‌గౌడ్, శ్రీరంగాపురం రాజుగౌడ్, రంగాపురం రమేష్‌గౌడ్, చెలిమిళ్ళ బీచ్పల్లిగౌడ్, చినిమిల్ల రామన్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, అల్వాల సాయిగౌడ్, పెబ్బేర్ టౌన్ గుండ్రాతి ప్రవీణ్‌గౌడ్, బాలగౌడ్, కంచిరావుపల్లి నాగరాజ్‌గౌడ్, కంచిరావుపల్లి వెంకటేష్‌గౌడ్, కంచిరావుపల్లి వెంకటన్నగౌడ్, ఆర్టీసీ శాఖపురం మహాదేవుడుగౌడ్, పరమేష్‌గౌడ్, ఎలగొండ గోవిందగౌడ్, ఎస్.రాకేష్‌గౌడ్ పెబ్బేర్ జి.యాదగిరి గౌడ్ జి.నరేష్‌గౌడ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

4.35 లక్షల ఎకరాల పట్టాల పంపిణీ

- రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నవ తెలంగాణ వనపర్తి
రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన, సాహసోపేత నిర్ణయం వల్ల తెలంగాణ రాష్ట్రంలో 2845 గ్రామ పంచాయతీ తాండాల్లో 1.50 లక్షల మందికి 4.35 లక్షల ఎకరాలు పోడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇది భారత దేశంలోనే ఒక రికార్డు అని మంత్రి అభివర్ణించారు. బుధవారం ఉదయం వనపర్తి జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి జిల్లాకు సంబంధించిన గిరిజన లబ్ధిదారులకు పోడు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు అటవీ ప్రాంతంలో ఉంటూ దశాబ్దాల కాలంగా పోడు భూమిని సాగు చేసుకుంటూ భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారనీ, అలాంటి గిరిజనులు తమ భూమి దక్కుతుందో లేదో అనే బెంగ నిత్యం పెట్టుకుని జీవించే వారన్నారు. అలాంటి గిరిజన రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయం వల్ల అటవీ హక్కుల పత్రాన్ని అర్హులైన వారందరికీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఈ నిర్ణయాన్ని ఎవరు ప్రశ్నించకుండా అటవీ శాతాన్ని హరితహారం ద్వారా మొక్కలు నాటి ఏడు శాతం అటవీని పెంచినట్లు మంత్రి చెప్పారు. ఇకముందు గిరిజనులు ఎవరు కొత్తగా చెట్లు నరకకుండా హామీ పత్రం తీసుకొని తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.



ఎక్కడైనా సరైన సర్వే చేయకుండా లేదా సరైన పత్రాలు సకాలంలో చూపించడంలో జాప్యం జరిగి అర్హత ఉండి పట్టాలు రాని వారికి మరోమారు సర్వే చేయించి అర్హులైన వారందరికీ పూడు పట్టాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పుడు పట్టాలు రానివారు ఎలాంటి బెంగ పెట్టుకోకుండా నిశ్చింతగా ఉండాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పోడి పట్టాలు వస్తాయని తెలిపారు. పోడు పట్టాలు పొందిన రైతులు ఎకరాకు 15 చెట్లు చొప్పున పెంచాలని సూచించారు. జడ్పీ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు పోడు భూమి ఒక ప్రధాన సమస్యగా ఉండేదన్నారు. పోడు సాగుచేసుకునే రైతులకు అటవీ శాఖ ద్వారా ఆంక్షలు ఉండేవన్నారు. అందువల్ల వడ్డీ వ్యాపారం చేసే దళారుల చేతుల్లో మోసపోవద్దని రైతులకు సూచించారు. ఎవరైనా రైతులు వాణిజ్య పంటలు సాగు చేస్తే బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు సైతం లభిస్తుందన్నారు. పోడు పట్టాలు పొందిన రైతులకు ఎంత సంతోషం ఉందో అంతకంటే ఎక్కువ సంతోషం ప్రభుత్వానికి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఏళ్ల తరబడి పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి, మండలస్థాయిలో కమిటీలు పరిశీలన చేసి చివరగా జిల్లా స్థాయి కమిటీ ద్వారా 415 మంది రైతులకు, 481 ఎకరాల భూమికి ఆర్.ఒ.ఎఫ్.ఆర్. అటవీ హక్కుల పత్రం పొందేందుకు అర్హులుగా నిర్ధారించామన్నారు. వీరందరికీ నేడు మంత్రి చేతుల మీదుగా పోడుపట్టాలు పంపిణీ చేస్తామన్నారు. పోడు పట్టాలు జారీ చేయడంలో సహకరించిన మంత్రికి, అటవీ శాఖ సిబ్బందికి, గిరిజన అభివృద్ధి శాఖ సిబ్బంది, కమిటీ సభ్యులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు రైతుబంధు, రైతుభీమా పొందేందుకు అర్హులు అని తెలియజేశారు. పోడు పట్టాలు పొందిన గిరిజన మహిళా రాజపేట మండలం పెద్దతాండ మహిళా రైతు కాత్రావట్ ధర్మాని మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల మాకల నేడు సాకారం చేసినందుకు, ముఖ్యమంత్రికి, మంత్రి నిరంజన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఎఫ్.ఓ నవీన్‌రెడ్డి, డీ.టీ.డీ.ఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, ఘనపూర్ ఎంపీపీ కృష్ణానాయక్, జడ్పీటీసీ సామ్య నాయక్, ఎంపీటీసీ ధర్మ నాయక్, సర్పంచ్ పిన్యా నాయక్, జాత్రు నాయక్, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు ముందస్తు ఏర్పాట్లు : కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి :
పట్టణంలోని రోడ్డు విస్తరణ పనులకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుండి రామ థియేటర్ వరకు తిరుగుతూ రోడ్డు విస్తరణకు చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లను మున్సిపల్, విద్యుత్ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్ స్తంభాలు పక్కకు జరపడం, డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, అంతకు ముందు ఆయా శాఖల ద్వారా చేపట్టాల్సిన ముందస్తు చర్యలు వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించారు. కళాశాల శిథిలావస్థకు చేరుకున్నందున అక్కడి నుంచి ఖాళీ చేయించి నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉర్దూ



మీడయం పాఠశాలను సందర్శించి పరిశీలించారు. అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. నాగేందర్, ఆర్ అండ్‌బీ డీఈ దానయ్య, తహశీల్దార్ రాజేందర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి : డీఈఓ

నవ తెలంగాణ వనపర్తి :
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యా ప్రమాణాలు పెంచాలని డీఈఓ డాక్టర్ గోవిందరాజులు అధికారులను ఆదేశించారు. బుధవారం ఘనపూర్, పెద్దమందడి మండలాల పరిధిలోని ఘనపుర్, సోలీపూర్, ముందరి తాండా, చీకురిచేట్టు తాండా, బలిజపల్లి, జంగమయ్యపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలను డీఈఓ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు రెగ్యులర్‌గా చెబుతున్న పాటలతో పాటు చదువులో వెనుకబడి ఉన్న ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించి వారి విద్యా ప్రమాణాలను పెంచాలని అధ్యాపకులను సూచించారు. ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థి ధారాళంగా చదవడం, రాయడంతో పాటు విషయ పరిజ్ఞానం పెంపొందేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలన్నారు. విద్యార్థులందరితో పాటు ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. ఉపాధ్యాయులు తమ సొంత పిల్లల్లా చూసుకొని మంచి విద్యను అందించి వారి భవిష్యత్తును మెరుగుపరచాలన్నారు. ఇదే పాఠశాలకు తిరిగి వస్తానని విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులను వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని లేకుంటే చర్యలు తప్పవని డీఈఓ ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఈ



సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ఆంగ్లంలో చదవడం, గణితంలో కూడికలు తీసివేతలు చేయించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మనఊరు మనబడి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్వహించి, పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఆహార నాణ్యతను పరిశీలించారు. ఆహార నాణ్యత పక్కాగా ఉండాలని, ఎటువంటి రాజీ ఉండరాదని డీఈఓ స్పష్టం చేశారు. చిన్నారులకు ఇచ్చే ఆహారం నాణ్యతతో కూడుకొని ఉండాలని, ప్రభుత్వం సూచించిన మెనూను కచ్చితంగా అమలు చేయాలని డీఈఓ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ -పాన్‌గల్
మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు, జేఏసీ నాయకులు సూర్యవంశం రాము అధ్యక్షతన నిర్వహించారు. సమ్మెకు సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బర్ మండల కార్యదర్శి దేవేందర్, సీపీఐ(ఎం) నాయకులు బాల్యనాయక్ తో కలిసి సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు 7రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్నా ఈ ప్రభుత్వం కార్మికుల సమస్యలపై స్పందించకపోవడం అన్యాయమన్నారు. కొత్త రాష్ట్రంలో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తే ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అనేక రంగాల్లో ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం, కాంట్రాక్టుగా పనిచేస్తున్న కార్మికులతో ఎక్కువ పని చేయించుకుంటూ తక్కువ వేతనాలు చెల్లించడం, ఆరు, ఏడు నెలలు గడుస్తున్నా కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మనెంట్ చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్,



బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాక్టర్స్ డ్రైవర్‌కు పంచాయితీల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని రకాల కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్ధనగ్న ప్రదర్శన, మహిళా కార్మికులతో బొడ్డెమ్మలు నిర్వహించి వినుత నిరసన కార్యక్రమాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సుబ్బయ్య, శివ, నాగన్న, పెంటయ్య, రాజు, రంగస్వామి, సుగ్రీవుడు, బీష్మ, చెన్నయ్య, నాగమణి, నాగలక్ష్మి, చిట్టెమ్మ, వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వనపర్తి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. సమ్మెకు ఆర్టీసీ కార్మిక సంఘం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో కార్యదర్శి కృష్ణయ్య, డిపో నాయకులు గోవర్దన్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సీఐటీయూ నాయకులు మద్దిలేటి, గ్రామ పంచాయతీ కార్మికులు రామచంద్రయ్య సతీష్, చంద్రయ్య, రాజు, గుండమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

కొత్తకోట : గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బొజ్జన్న డిమాండ్ చేశారు. బుధవారం కొత్తకోట మండల ఎంపీడీఓ కార్యాలయం దగ్గర నిర్వహిస్తున్న కార్మికుల దీక్ష 7వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ తిరుపతి, బాలరాజు, హన్మంత్, గోపి, నాగేష్, ఎస్.భాస్కర్, పి.శ్యాంసుందర్, డి.సహదేవుడు, ఎం.నిరంజన్, మన్యంకొండ, వెంకటస్వామి పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

నవ తెలంగాణ -ఆత్మకూర్
రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి వామపక్షాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్ ఆత్మకూరు, అమరచింత కేంద్రాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రాఘవ, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి విద్యార్థికి బట్టలు, పుస్తకాలు పంపిణీ చేయాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్ల పోస్టులు భర్తీ చేయాలని, కార్పొరేటర్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని పై డిమాండ్లు పరిష్కరించాలని లేనిచో తల్లిదండ్రుల సహకారంతో పెద్ద ఎత్తున ఛలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, వినయ్, భాను, వివిధ గ్రామాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోట : విద్యార్థులకు తక్షణమే మౌలిక సదుపాయాలతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అధిక



ఫీజుల వసూలను నియంత్రించాలని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ కొత్తకోట మండల కమిటీ నిర్వహించి విద్యార్థులకు విద్యా రంగంలో ఉన్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు తిరుపతి నాయక్, శ్రవణ్, ఉదయ్, నితీన్, కిరణ్, వినోద్ విద్యార్థులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : విద్యా రంగ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలను మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, తేజ, తదితరులు పాల్గొన్నారు

డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలి : సీఐటీయూ

వనపర్తి : ప్రైవేట్ బస్సుల అక్రమ రవాణా అరికట్టాలన్నారు. 136 నెలల డీఏ బకాయిలను తక్షణమే చెల్లించాలని టీఎస్ ఆర్టీసీ నాయకులు తెలిపారు. బుధవారం రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా వనపర్తి డిపో ముందు జేఏసీ నాయకులు నిరసన తెలిపి, అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కార్యాలయం ఏఓకు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఆర్టీసీ జేఏసీ వనపర్తి కన్వీనర్ విశ్వనాథ్, కో-కన్వీనర్ కృష్ణయ్య మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సీఎం కేసీఆర్ ఆర్టీసీపై గానీ, ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబాల గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కార్మికుల పైన పనిభారాన్ని తగ్గించాలని, అన్ని రకాల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిపో కార్మికులు నగేష్, రవి, గోవర్ధన్, బీ.ఎస్.రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాసులు, ఎం.బాలస్వామి, ఎ.జి.కృష్ణ పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో సర్పంచ్ భర్త మృతి

పెబ్బేరు : విధిరాత ఎలా ఉంటుందో ఎవరు చెప్పలేరు. తండ్రి మృతి చెందిన కొన్ని గంటల్లోనే కొడుకు జన్మించడం ఆ కుటుంబంలో విషాదంతో సంతోషాన్ని లేకుండా చేసింది. ఈ సంఘటన వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం షేర్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. విచిత్రకరమైన పరిస్థితి చూసి ప్రజలంతా కన్నీరు పెట్టారు. షేర్‌పల్లి గ్రామ సర్పంచ్ సునీత భర్త రాజశేఖర్(40) బ్రెయిన్ స్ట్రోక్‌తో మంగళవారం రాత్రి 10గంటలకు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందారు. గర్భవతిగా 9నెలలు నిండడంతో బుధవారం తెల్లవారుజామున 5గంటలకు సర్పంచ్ సునీత మగబిడ్డకు జన్మనిచ్చింది. చాలా సంవత్సరాల తర్వాత వారి కుటుంబంలో మగబిడ్డ జన్మించాడు. మృతుడి భౌతిక దేహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. రాజశేఖర్ మృతి బీఆర్ఎస్ పార్టీకి అతని కుటుంబానికి తీరనిలోటని మంత్రి అన్నారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రాజశేఖర్ మృతదేహానికి మండల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించి సంతాపం తెలిపారు.

ఆర్థిక లావాదేవిలపై అవగాహన

ఆత్మకూరు : పట్టణంలోని ప్రధాన కూడలిలో ప్రజలకు ఆర్థిక లాభదేవీలపై అవగాహన కార్యక్రమం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎవరైనా బ్యాంకు నుండి మీకు ఫోన్ చేసి మీకు లోన్ ఇస్తామని నమ్మించి, మీ యొక్క ఏటీఎం కార్డు నెంబర్ గాని, పిన్ నెంబర్ గాని చెప్పమంటే ఎవరికి చెప్పవద్దని, తగు జాగ్రత్తగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ. బీచుపల్లి, కానిస్టేబుల్ బాల్‌రాం, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

పరుగులు పెడుతున్న పట్టణ అభివృద్ధి

వనపర్తి : నియోజకవర్గంలో నిరంజన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాక అభివృద్ధి పరుగులు పెడుతోందనిమున్సిపల్, మార్కెట్ యార్డుల చైర్మన్లు గట్టు యాదవ్, పలుస రమేష్ గౌడ్ అన్నారు. వనపర్తి పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి చేసిన అభివృద్ధి పనులపై ఇంటింటికీ తిరిగి బుధవారం కరపత్రాలను పంపిణీ చేశారు. పట్టణంలోని 12వ వార్డులోని వడ్డెగిరి, రాజానగరంలో చేసిన అభివృద్ధిపై వారు వివరించారు. రాజనగరం చెరువును వెడల్పు చేసి సీసీరోడ్డుతో సుందరీకరించడంతో ట్యాంక్‌బండ్‌గా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్లకాపరుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి పట్టణ పార్టీ పరిశీలకులు అరుణ్ ప్రకాష్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ సింగిల్ విండో అధ్యక్షులు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరెంటును తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ

వనపర్తి : ఉచిత కరెంటును తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ, వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడే వారిపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి ఘాటుగా విమర్శించారు. వనపర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పాలించే అర్హత కోల్పోయిందన్నారు. వనపర్తి నియోజకవర్గంలోనూ అవినీతి పెరిగిపోయిందన్నారు. అవినీతిపై, ప్రభుత్వంపై విమర్శించే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మేఘారెడ్డి చెప్పారు. కేసులకు భయపడే వారు ఎవరూ లేరన్నారు. వనపర్తి జిల్లాలో ఉన్నతస్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి అధికారులు సైతం బీఆర్ఎస్ నాయకులకు వత్తాసు పలుకుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కౌన్సిలర్లు బ్రహ్మం చారి, రాధాకృష్ణ, నేతలు సాయి చరణ్ రెడ్డి, రమేష్ గౌడ్, సత్యారెడ్డి, సత్యశీలరెడ్డి, టీఎంఆర్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు పట్టణ కేంద్రంలో టీపీసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉచితంగా కరెంటుపై అప్పులు చేసి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నారని మాట్లాడిన సందర్భంలో బారాస నాయకులు రేవంత్‌రెడ్డి ఉచిత కరెంటు అవసరం లేదని మాట్లాడినట్టుగా తప్పుడు సంకేతాలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్‌గౌడ్, నరేందర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు తోమాలపల్లి మన్యం పాల్గొన్నారు.

కొత్తకోట : ఈ సందర్భంగా వనపర్తి డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును వక్రీకరించి తప్పుడు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ పార్టీ చేసినా వ్యాఖ్యలను నిరసిస్తూ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కొత్తకోట మండలం కానాయపల్లి విలేజ్ సబ్ స్టేషన్ దగ్గర మున్సిపాలిటీ కేంద్రం టౌన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శ్రీనివాస్, గొల్లబాబు, మాజీ ఉప సర్పంచ్ బోయేజ్, నరేందర్ రెడ్డి, నాగన్న, నగరపు బీచుపల్లి పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలలోని విద్యుత్ ఉప కేంద్రాల వద్ద టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు ధర్నా నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు మొగలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా పాల్గొన్నారు.

కల్వకుర్తిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పోటాపోటీ కార్యక్రమాలు

నవతెలంగాణ- కల్వకుర్తి

వ్యవసాయానికి అందించే 24 గంటల విద్యుత్ సరఫరా విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు కల్వకుర్తిలో పోటా పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. కెసిఆర్ అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టేసారంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యుత్ సబ్స్ స్టేషన్ల ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మార్చాల సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





ప్రగతి పథంలో గ్రామాలు.. : ఎమ్మెల్యే

బల్మూరు : తెలంగాణలోని గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నాయని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో రూ.2కోట్ల10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, పలు అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణం, గ్రామపంచాయతీ భవనాలు, తదితర అభివృద్ధి పనులు ప్రతి గ్రామ పంచాయతీలలో కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేనేపల్లి అరుణ, పిఏసిఎస్ చైర్మెన్ నరసయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ దేశ్యానాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలి : సీపీఐ(ఎం)

కందనూలు : మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మంచినీళ్ల లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి అశోక్ విజ్ఞప్తి చేశారు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నవీన్ సత్యనారాయణ మల్లికార్జున్ పాల్గొన్నారు

వీవోఏల శిక్షణ కార్యక్రమం

బిజినేపల్లి : మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ఆఫీసులో బుధవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి వివో ఎలా కు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ లక్ష్మీనారాయణ ,ఏపీఓ నయీమ్ ఏపిఎం రజిత సీసీలు రామస్వామి ప్రశాంతులు ఎంఎంఎస్ అధ్యక్షురాలు తిరుపతమ్మ వివోఏలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కందనూలు : మధ్యాహ్న భోజన కార్మికుల (సీఐటియూ అను బంధం) సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏవో కార్తీక్ గారికి మధ్యాహ్న భోజన కార్మికుల వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రాజేశ్వరి గౌరమ్మ శాంతమ్మ హసీనా సుఖరభి పద్మమ్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

నేడు ఇంటింటికీ టీడీపీ

కొల్లాపూర్ రూరల్:నేడు కొల్లాపూర్ మండలం లో ఎర్రగట్టు బల్లారం, మొల్ల చింతలపల్లి, చెంచుగూడెం గ్రామాలలో ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ తన బృందంతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి టిడిపి కార్యక్రమం ద్వారా తన కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని నమోదు చేసుకొని రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే అన్ని సమస్యలకు పరిష్కార దిశగా కృషి చేస్తానని వారు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీలోకి బీజేపీ నాయకులు చేరిక

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ ఎమ్మెల్యే అభివృద్ధి కోసం అనునిత్యం శ్రమిస్తున్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటం రంగస్వామి, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ , సోమశిల గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, గ్రామ యూత్ నాయకులు కురం దాస్ వెంకటేష్ ఉన్నారు.

నూతన జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

కొల్లాపూర్ రూరల్: నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు.కొల్లాపూర్ మండలం ఎల్లూర్ గ్రామంలో 20 లక్షల నిధుల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శంకుస్థాపన చేశాడు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

కందనూలు : జిల్లా కేంద్రంలోని డాక్టర్ ఎం పుల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ పుల్లారెడ్డి, జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చెవి ముక్కు గొంతు వైద్య శిబిరం విజయవంతమైనట్లు జిల్లా కెమిస్ట్రీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట సాయిబాబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 120 మంది రోగులకు పరీక్షలు నిర్వహించినట్లు 20 మంది రోగులకు శస్త్ర చికిత్సల కొరకు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బిక్కుమల్ల సురేష్,పట్టణ కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మాచిపెద్ది శ్రీనివాసులు,కోశాధికారి ఆకారపు శ్రీనాథ్, సభ్యులు ఆకారపు రమణ, సహదేవ్, బొడ్డు అనంతయ్య,వేణు, వినోద్ ప్రణీత్ కుమార్, పొలరవికుమార్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఎన్నో పథకాలు

తిమ్మాజిపేట : వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు చేసే వివిధ పథకాల గురించి జిల్లా వ్యవసాయ అధికారి పి వెంకటేశ్వర్లు రైతులకు అవగాహన కల్పించారు.తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న సింగిల్ విండో పరిధిలో ఇఫ్కో సంస్థ వారు ప్రత్యేకంగా వారి సంస్థ అవుట్లెట్ స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం తిమ్మాజీపేట రైతు వేదిక లో రైతులకు వారు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ప్రభాకర్ రెడ్డి, ఇఫ్కో సంస్థ తెలంగాణ మేనేజర్ కృపాశంకర్ , పిఏసిఎస్ ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి , నాగర్కర్నూలు ఏడిఏ రమేష్ ,మండల వ్యవసాయ అధికారి కమల్ ఇఫ్కో బజార్ సంస్థ తెలంగాణ మేనేజర్ పున్నం రాజు మహబూబ్ నగర్ జిల్లా ఇఫ్కో మేనేజర్ బాలాజీ, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి ,జడ్పీటీసీ దయాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ప్రదీప్ , రైతు సంఘాల నాయకులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం..

వెల్దండ : మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన దుబ్బ ప్రశాంత్ ప్రమాదంలో కాలు విరిగి కల్వకుర్తి అమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న కుప్ప గండ్ల మాజీ సర్పంచ్, సింగల్ విండో డైరెక్టర్ మోక్తాల శేఖర్ బుదవారం ప్రశాంత్ ను పరామర్శించి రూ .5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో కొత్తగా అర్హులైన రైతులు రైతు బీమాకు దరఖాస్తులను చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జులై 10న ఈ ప్రక్రియ ప్రారంభంకాగా, ఆగస్టు 5 లోపు బీమా పథకంలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతులు కూడా, ఈ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ పథకంలో నమోదైన రైతు ఏ కారణంతో మృతి చెందినా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్మును అందిస్తోందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కొత్తగా అర్హులైన రైతులు 17482 మంది రైతులతో పాటు గతంలో పట్టాలు ఉండి నమోదు చేసుకొని 32825 మంది రైతులు కూడా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

తొలగించిన ఓటర్ల వివరాలను పరిశీలించి ధృవీకరించాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు

ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి మరోసారి పరిశీలన చేసి ధృవీకరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ ఆర్డీవో కార్యాలయంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం తహసీల్దార్లతో ఓటర్ జాబితాలో పి.ఎస్.ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, నూతన ఓటర్ల నమోదు ట్రాన్స్ జెండర్ ఓటర్ల నమోదు తదితర అంశాలపై కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఫోటో సిమిలర్ ఎంట్రీ మొదటి దఫా క్రింద క్షేత్ర స్థాయిలో తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించాలని సూచించారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగించిన, తొలగించిన ఓట్లకు సంబంధించి సంపూర్ణ సమాచారం తమ వద్ద అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు.నాగర్ కర్నూలు నియోజకవర్గ పరిధిలో 259 పోలింగ్ కేంద్రాలలోని 5101 గృహ



సముదాయాలలో 6 ఓట్ల కన్నా ఎక్కువగా ఉన్న 4,4650 ఓట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.

నియోజకవర్గంలో 2 లక్షల 13 వేల 183 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 107058 మంది పురుష ఓటర్లు,106122 మంది మహిళా ఓటర్లు ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. నియోజకవర్గం లో చాలామంది ట్రాన్స్ జెండర్ లు ఉన్నారని సిడిపిఓల ద్వారా ట్రాన్స్ జెండర్ ల ఓట్ల నమోదుకు సిడిపిఓల సహకారం తీసుకొని ట్రాన్స్ జెండర్ ల ఓట్ల శాతాన్ని పెంచాలని ఆదేశించారు.ప్రతి సీడీపీఓ ట్రాన్స్ జెండర్ ల 10 ఓట్లు నమోదు చేసేలా టార్గెట్ ఇవ్వాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో నాగలక్ష్మి, నాగర్ కర్నూల్ తాడూర్ బిజినపల్లి తెలకపల్లి తిమ్మాజీపేట తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

- తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టం
- నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం
- ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రైతులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

కందనూలు : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరియు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పిలుపు మేరకు, రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తే చాలు అని వ్యాఖ్యానించిన రేవంత్ రెడ్డి మాటలకు నిరసనగా "కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై" నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసి వారి వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ టౌన్, రూరల్ మండలాల రైతులు, పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలకపల్లి : రైతులకు ఉచిత విద్యుత్ పై విమర్శ చేసిన తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ తీరుకు నిరసనగా బుధవారం రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ ఆదేశం మేరకు మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగింపు నిర్వహించి దగ్ధం చేశారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, గ్రామాల సర్పంచులు ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సింగిల్విండో వైస్ ఛైర్మన్ మేకల శ్రీనివాస్ యాదవ్ గారి న్యాయకత్వంలో కొల్లాపూర్ మండలం మొల్లచింతలపల్లి గ్రామం లో ఈరోజు ఉదయం కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడి రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున్న పాల్గొనారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం కుడికిల్ల గ్రామంలో పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి రేవంత్ రెడ్డి మాటలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను ఊరేగింపు నిర్వహించి దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జెడ్పిటిసి దయాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్. ఎంపిటిసి లీలావతి జిల్లా మార్కెట్ డైరెక్టర్లు హుసేని కవిత నాయకులు స్వామి నాగేందర్ గౌడ్ వెంకటేష్ ప్రశాంత్ శివ మోహనచారి కాళ్లరాజు పిర్యానాయక్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికులు సమ్మె

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో బుధవారం గ్రామపంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వానికి నెరవేర్చాలని విన్నవించుకుంటూ వారి సమస్యల పట్ల ఏడవ రోజు వరకు చేరుకున్నది ప్రభుత్వం దిగచ్చేవరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కలమండల సుల్తాను, ప్రధాన కార్యదర్శి ఎండి హబీబ్, కోశాధికారి సుగుణ, వెంకటస్వామి, వెంకటయ్య, నిరంజన్, లక్ష్మయ్య, బాలకృష్ణ, పాల్గొన్నారు.

తాడూరు :ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ తాడూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు పనిచేస్తున్నారు, వీరిలో పారిశుద్ధ కార్మికులు, స్వీపర్స్, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్స్, డ్రైవర్స్, కారోబార్సు, బిల్ కలెక్టర్స్ నిర్వహిస్తున్నారు, గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాన్ని పరిశుద్ధంగా ఉంచుతూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు పనిచేస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులపై గుదిబండ పడ్డట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకువచ్చి మల్టీపర్పస్ వర్కస్ విధానాన్ని ప్రవేశపెట్టింది, ఈ కార్యక్రమంలో ఏటియుసి మండలనాయకులు ప్రదీప్ తాడూరు మండల గ్రామ పంచాయతీ కార్మికులు, జంగయ్య బాలయ్య గ్రామాల గ్రామపంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

బిజినేపల్లి :మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల 7వ రోజు సమ్మెకు మద్దతుగా కూచుకుల్ల దామోదర్ రెడ్డి తనయుడు కూచుకుల్ల రాజేష్ రెడ్డి మద్దతుగా సంఘీభావం తెలియపరిచి సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోణ విలయతాండవం చేస్తున్న సందర్భంలో నాకేమైనా పర్వాలేదు అని ఊరు ప్రజలను కాపాడేందుకు ముందు వరుసలో నిలిచినటువంటి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని



అన్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటస్వామి సర్పంచ్ అమృత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య మధు మాజీ సర్పంచ్ బాలరాజు ఎంపీటీసీ రాజు దయాకర్ రెడ్డి యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు స్వామి మల్లేష్ మైబూస్ కతాల్ సురేష్ పరశురాములు ఎల్లయ్య రామేశ్వరమ్మ బంగారమ్మ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఏడవ రోజు విజయవంతంగా జరిగింది. ఉప్పునుంతల మండల కేంద్రంలో సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ,గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు సుల్తాన్ కార్యదర్శి హబీబ్ రాధాకృష్ణ లాల గౌడు వెంకటయ్య మహిళా కార్మికులు సుగుణ ముత్యాలమ్మ నవనీత కాశమ్మ రమాదేవి తదితరులు పాల్గొన్నారు అభినందనలతో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు కే సుల్తాన్ పాల్గొన్నారు.

బల్మూరు : బల్మూరు మండల కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీల నుంచి వచ్చి ఏడవ రోజు కార్మికులు మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ అర్ధనగ్న ఉంటూ నిరసన చేశారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు శంకర్ ఇజ్జాస్ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండయ్య నిరంజన్ ఈశ్వరయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె కు కల్వకుర్తి బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం మద్దతు తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిఎస్పి జిల్లా కార్యదర్శి ఎట్టి అంజనేయులు, అసెంబ్లీ అధ్యక్షులు బండగల చందు, మండల నాయకులు రాజుగారు భాస్కర్ , మధు, కార్మికులు మురళి, లక్ష్మీ నారాయణ, యాదయ్య,నీలమ్మ,విమల్ , తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె బుధవారం 7వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీపీ కొమ్ము మధు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు తోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏం మనుమంతరావు, ఎంపిటిసిలు ఆర్ రమేష్, ఉప సర్పంచ్ కృష్ణయ్య వార్డు సభ్యులు, జిపి మండల అధ్యక్షులు ఎండి సైదులు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, సహాయ కార్యదర్శులు రాములు, రామకృష్ణ,పెంటయ్య, ఉపాధ్యక్షులువెంకట లక్ష్మయ్య,పార్వతమ్మ ,రాజు గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ :గ్రామపంచాయతీ కార్మికులతోవెట్టి చాకిరి చేయించుకుంటున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్ అన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్లసమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. కొల్లాపూర్ మండలంలోని ఆర్డిఓ ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల అధ్యక్ష కార్య దర్శులు చంద్రయ్య బాలస్వామి, కోడేరు మండల అధ్యక్షులు రాముడు సాయిబాబా, పెంట్లవెల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టెమ్మ శ్రీనివాసులు, సత్యం, ఆశన్న, నరసింహ, బాలస్వామి, బాబు, నాలుగు మండలాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్తు సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ ధర్నా

బల్మూరు : కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చే మాట వట్టి బూటకం అని ఇందుకు నిరసనగా మండల కేంద్రంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, రాంప్రసాద్ గౌడ్, నర్సింగ్ రావు, ఖాదర్, మైసన్న, సాయి, వెంకటయ్య, రమేష్,కాశన్న యాదవ్, విష్ణు,బాణాల బీకియ నాయక్, చంద్రమౌళి, కొండల్, రాజేష్, మహేష్, కొండల్,అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ రంగారెడ్డి సూచనల మేరకు వెల్టూరు గ్రామంలో జాతీయ రహదారి దగ్గర ఉన్న సబ్ స్టేషన్ ముందు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గుద్దటి రాజమౌళి, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీశైలం, సీనియర్ నాయ కులు జంగయ్య, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రహ్లాదు,పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర కార్యదర్శి వాల్యా నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రావు, యూత్ నాగర్ కర్నూల్ జిల్లా జర్న సెక్రెటరీ మిద్దె మల్లేష్, గోరింటా తిరుపతయ్య, జయకృష్ణ, శ్రీనివాసులు, సోషల్ మీడియా భరద్వాజ్ గౌడ్, నాగరాజు, పర్శ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు జయరాం నాయక్ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వ అనుచిత నిర్ణయాలతో విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టేశారని , పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించారని బిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కార్యక్రమంలో పోచమ్మ గడ్డ సర్పంచ్ వరలక్ష్మి పంతు నాయక్, మర్రిగుంత ఉప సర్పంచ్ బుజ్జి దేశ్య నాయక్, ఉప పోచమ్మ గడ్డ సర్పంచ్ లక్ష్మి వెంకట్రాం చందర్ నాయక్, నర్సింహా నాయక్, భీముడు, రమేష్, నర్సింగ్, లక్ష్మణ్, లోకిలాల్, గంగిరామ్, కృష్ణయ్య, రాజు, మహేష్, రాహుల్, పాల్గొన్నారు.

కొల్లాపూర్ :కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను భీఆర్ఎస్ ప్రభుత్వం వక్రీకరిస్తూ కాంగ్రెస్ మీద వ్యతిరేకంగా, కుట్ర పూరితంగా తెచ్చే విధానాన్ని నిరసిస్తూ కొల్లాపూర్ పట్టణ సబ్ స్టేషన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసనచేశారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వర్ ,నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్, పాల్గొన్నారు.

రైతు బీమాను తప్పక నమోదు చేసుకోవాలి

బిజినేపల్లి : మండలంలోని గంగారంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు బీమా నమోదు చేసుకొని రైతుల యొక్క దరఖాస్తు ఫారాలను గంగారం క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి షరీఫ్, మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి దరఖాస్తు ఫారాలను తీసుకోవడం జరిగింది. రైతు బీమాను నమోదు చేసుకున్న రైతుల యొక్క లిస్టును గ్రామపంచాయతీ దగ్గర అతికించడం జరిగిందని రైతు బీమా చేసుకోవలసిన వయస్సు 18 నుండి 50 సంవత్సరాల గలవారు అర్హులని రైతు భీమా చేసుకోవడానికి చివరి తేదీ 5/8/23 వరకు ఉంటుందని వారు తెలిపారు. తరువాత గ్రామంలో ఉన్న జొన్న మొక్కజొన్న పత్తి పంటలను పరిశీలించి తగిన సలహాలను సూచనలను ఇచ్చామన్నారు. జూన్ నెలలో రైతుబంధు మొదలై జూలై 10 న ముగిసిందని మళ్లీ యాసంగి పంట కు ప్రారంభమవుతుందని తెలిపారు.

ఎల్వోసీ అందజేత

బిజినేపల్లి : మండలంలోనిసాయిన్ పల్లి గ్రామానికి చెందిన బాల చంద్రమ్మకి, వట్టెం గ్రామానికీ చెందిన మనీషాకి,నాగర్ కర్నూల్ మండలంలోని మల్కపూర్ గ్రామానికి చెందిన బి.చంద్రయ్యకి, హైదరబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఇద్దరికి 2 లక్షల రూపాయల ఎల్వోఓ లెటర్స్‌ను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో అడ్మిషన్లు

అచ్చంపేట : పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ . రాములు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ బైపీసీ లలో మిగిలిన సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 10.వ తరగతిలో జి పి ఏ 7.0 , 10.0 జిపిఏ సాధించిన విద్యార్థులు ఈనెల 15 వరకు నిర్వహించే స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని సూచించారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉంటుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్య నైపుణ్యాలను పెంపొందించేందుకే తొలి మెట్టు

తెలకపల్లి : విద్యార్థులకు విద్య నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం నందు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలు మరియు కస్తూర్బా గాంధీ సాంఘిక సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మనఊరు - మనబడి కార్యక్రమం పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ తోపాటు మండల తొలిమెట్టు నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి మరియు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని నాయకుల పరామర్శ

వంగూరు : వంగూరు మండలం మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఉప్పలపహాడ్ గ్రామంలో ఆర్యపల్లి బాల్ నారాయణ(55) అనే వ్యక్తి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలుపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పండిత్ రావ్ ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ రెడ్డి ,ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, తిరుమలయ్య,కిసాన్ సెల్ అధ్యక్షులు మధూకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గువ్వ శివశంకర్,వంగూరు ఉపసర్పంచ్ జనార్దన్,గ్రామస్థులు అరవింద్ రెడ్డి, బాలయ్య,రమేష్ రెడ్డి,రమేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి మాటలను బారాసా వక్రీకరించింది

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్ .

అచ్చంపేట : పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను భారత రాష్ట్ర సమితి నాయకులు వక్రీకరించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసయ యాదవ్ మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నరసయ్య యాదవ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం , పట్టణ కౌన్సిలర్ గౌరీశంకర్ , ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, కటకం రఘు యుగంధర్ గౌడ్ తదితరులు ఉన్నారు .

విద్యాసంస్థలు బంద్ విజయవంతం.

- జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్

నవతెలంగాణ- కందనూలు



రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 12వ తేదీన బంద్ పిలుపులో భాగంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బంద్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్గం శివవర్మ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలి. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్ రవి వికాస్ లక్ష్మణ్ శివ నాయక్ ఆకాష్ సంజయ్ నాగరాజ్ రాజు హరికృష్ణ విష్ణు అభి లోకేష్ రాము తదితరులు పాల్గొన్నారు

కోడేరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీ లు ఎస్ ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో బంద్ జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజేష్ ,ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు శ్రీకాంత్, భాస్కర్, అజయ్, శివ, శ్రీశైలం. వివిధ గ్రామాల విద్యార్థిని,విధ్యార్థులు పాల్గొన్నారు.

పెంట్ల వెల్లి : మండల తెలంగాణ రాష్టంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అన్ని విద్యాసంస్థలు బందు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ తరుణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు భాను, కార్తీక్, మంజు, శివ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: మండల కేంద్రంలో భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ప్రైవేట్ స్కూలు కళాశాలలు బందు నిర్వహించారు. వామపక్షాల విద్యార్థి కార్యదర్శులు నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, తారాసింగ్ మాట్లాడుతూప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత చట్ట అమలు చేయాలి, విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులు అందించాలి ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్ ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సంక్షేమ హాస్టల్ కన్వీనర్ మధు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు స్టీఫెన్ సోమశేఖర్ మల్లికార్జున్ అరవింద్ అంజి పవన్ పవన్ శివ గెలువయ్య లక్ష్మణ్ రాము అనిల్ తదితరులు పాల్గొన్నారు

బిజినేపల్లి : మండల కేంద్రంలో భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ప్రైవేట్ స్కూలు కళాశాలలు బందు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రశేఖర్ , మండల కార్యదర్శి డి మల్లేష్ అధ్యక్షులు సురేష్ పరుశరాములు ఆకుల శివ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు : మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల బంధు విజయవంతం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాసంస్థలు బంద్ చేశారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మారేడు శివశంకర్ ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : తెలంగాణ రాష్టంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బందును నిర్వహించారు. స్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏ రామకృష్ణ ,వెంకటేష్ ,భాను తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ దేవాలయంగా తీర్చిదిద్దుతాం : మంత్రి



అలంపూర్ : అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని దేశంలోనే ఆదర్శ దేవాలయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం అలంపూర్ పట్టణంలోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యేలు అబ్రహం, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిలతో కలిసి దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ చైర్మన్ కృష్ణయ్య, ఆలయ అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రసాద్ స్కీం పనులు వేగవంతం చేయాలన్నారు. అలంపూర్ పట్టణంలో ప్రసాద్ స్కీం కింద రూ.37 కోట్లతో నిర్మిస్తున్న నిర్మాణం పనులను మంత్రి పరిశీలించారు. పనులు వేగవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మొదటి అంతస్తు రెండవ అంతస్తులు ఏయే నిర్మాణాలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. మంత్రి ఇందుకు సంబంధించిన మ్యాపును పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసేతంతంతంతంతంతంత వసతులు గురించి తెలుసుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అలంపూర్ దేవాలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దేవాలయానికి వచ్చే దారులలో ఆర్చీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పరిసర ప్రాంతంలో అందమైన మొక్కలు నాటాలన్నారు. వివాహాలు జరుపుకోవడానికి కళ్యాణ మండపం అన్ని హంగులతో నిర్మించాలన్నారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ ఎస్ఈ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకసారి దర్శిస్తే మళ్లీ సందర్శించాలనే ఆత్రుత పెరగాలన్నారు. పనులకు సంబంధించి ప్రతివారం నివేదిక పంపాలని సంబంధిత కలెక్టర్, పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవాలయాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ధూప , దీప, నైవేద్యం పథకం ద్వారా ప్రతి దేవాలయం పూజలు అందుకునేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కృష్ణయ్య, మున్సిపల్ చైర్మన్ మనోరమ, ఆర్డీఓ రాములు, టూరిజం శాఖ సూపరింటెండెంట్ , ఇంజినీర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతి ..

అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు 6 వ రోజు సమ్మె లో బాగంగా బుధవారం ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 19 వేలు ఇవ్వాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న, జీపీ మండల ఉపాధ్యక్షుడు ఎస్‌ఎచ్ మద్దిలేటి, లాలన్న, ఎమేలమ్మ గిడ్డమ్మ, చిన్ననరసింహ, ఎల్లన్న, అఖిల్, శివానందు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం : మంత్రి



ఉండవల్లి : గత ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాలను విస్మరించాయని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఎక్సైజ్ , క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తా లోని బీజేఆర్ ఫంక్షన్ హాల్ లో గౌండ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో పచ్చని పొలాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమానంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. గౌడ్‌ల సంక్షేమం కోసం రూ. 500 కోట్లతో హైదరాబాదులో సంక్షేమ భవనం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. గౌడ వర్గం లోని పిల్లలు గురుకులంలో ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశమున్నదని అన్నారు. ఎన్నికల్లో ఆరు నెలల్లో రావచ్చని గ్రామాల్లోనూ ఊసరవెల్లిలు ప్రచారాలు చేస్తున్నారని వారిని నమ్మి మోసపోకుండా మళ్లీ టీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. అల్లంపూర్ చౌరస్తాలో సర్దార్ సర్వా పాపారాయుడు జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతులకు మూడు గంటల ఉచిత కరెంటు సరిపోతుంది 24 గంటలు కరెంటు అవసరం లేదని పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యాలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చల్ల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ. సంక్షేమ రంగంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ నియోజవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధిలో ముందున్నట్లు తెలిపారు అంతకుముందు ఆలయాలను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి మంద జగన్నాదం, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, గౌడ సంఘాల నాయకులు, అధ్యక్షులు , ఉపాధ్యక్షులు , కార్యదర్శులు , గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్ , రవి ప్రకాష్ గౌడ్ , అమృత డెవలపర్స్ అధినేత ప్రకాష్ గౌడ్ , సుదర్శన్ గౌడ్, వరన్న గౌడ్, నారాయణ గౌడ్ , వెంకటేష్ గౌడ్‌లతో పాటు వెయ్యి మంది హాజరయ్యారు.

చౌరస్తా జాతీయ రహదారిపై నిరసన

రైతులకు మూడు గంటలు ఉచిత కరెంటు చాలు 24 గంటలు కరెంట్ అవసరం లేదని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యానాలు పై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ , ఎమ్మెల్సీ అభ్యర్థి చల్ల వెంకట్రామిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అబ్రహం , గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తదితర మండల స్థాయి ప్రజాప్రతినిధులు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందే రైతులు ఇబ్బందులు పాలు గురిచేస్తుందని సీఎం కేసీఆర్ నాయకత్వంలో 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తుంటే అవసరం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని వారి విమర్శించారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం


అయిజలో..

ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి పిలుపు మేరకు.. మండల కేంద్రమైన ఉట్కూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి ఊట్కూర్ టౌన్ అధ్యక్షుడు లింగం మైనార్టీ నాయకులు జలాల్ , కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి పిలుపుమేరకు గద్వాల్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి వాఖ్యాలను వక్రీకరించినందుకు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమంలో , ఎంపిటిసి ఎస్ కృష్ణ, మాచర్ల వీరేష్,ఖాజా, మాచర్ల రాము, కొత్తపల్లి అక్బర్, వీరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్, భాష పాల్గొన్నారు.

అయిజ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యాల తీరును వక్రీకరించి తప్పుడు ఆరోపణలు చేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అయిజ రాయచూర్ రోడ్డు నందు నిరసన చేపట్టి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గిత్తల దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి ,జిల్లా అధికార ప్రతినిధి మైనర్ బాబు, జిల్లా జనరల్ సెక్రెటరీలు హనుమన్న ,సాంబశివుడు జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగశిరోమణి ,ఉత్తనూర్ జయన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుమధు మాస్టర్ ,నాయకులు బసవరాజు ,ఫిరోజ్ ,ముక్కెరన్న, మహేష్ , లక్ష్మన్న దేవన్న పాండు దేవేంద్ర రవి ,తిరుమ లేష్ ,నరసింహాచారి ,లాల్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముని బొంపురం మాజీ ఉపసర్పంచ్ గౌడు నాయుడు ,శంకర్ గౌడ్ ,అబ్రహాము నరసింహ, ఆంజనేయులుగౌడ్ వెంకటేష్ సూర్యచంద్ర, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి : సీఐటీయూ

నారాయణపేట టౌన్ : పెంచిన జీతాన్ని వెంటనే ఇవ్వాలి, నూతన మెనూకు బడ్జెట్ పెంచాలి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ నాయకులు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు డీఈఓ కార్యాలయం నుంచి బయల్దేరి వెళుతుండగా మున్సిపల్ పార్క్ దగ్గర పోలీసులు అడ్డగించగా అక్కడ రోడ్డుపై మధ్యాహ్న భోజన కార్మికులు బైటాయించి ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ సాగర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి విన్న విన్నవించిన ఇంతవరకు ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. ఈ కార్యక్రమానికి బీ.బాల్ రామ్, సీఐటీయూ జిల్లా కన్వీనర్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామిరెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా నాయకులు జోషి, గోవింద్ రాజ్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మట్లాడారు. కార్యక్రమంలో మరికల్ మండల నాయకులు, తిరుపతమ్మ, రాజేశ్వరి.వెంకటేష్,నారాయణపేట నాయకులు, రవి కుమార్ యాదమ్మ,మాధవమ్మ,శివలీల ,భారతమ్మ అరుంధతి ,వెంకటమ్మ కోస్గి మణిమాల,షభానా,ఆశమ్మ, పద్మ మాగనూరు ప్రమీల, శంకరమ్మ లక్ష్మీ దేవి, గంగమ్మ, మహిమూద తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం


గద్వాలలో..

జోగులాంబ గద్వాల/మల్దకల్/ ధరూర్/ గట్టు /అయిజా : రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతమైంది. జోగులాంబ గద్వాల, మల్దకల్, ధరూర్, గట్టు, అయిజా, శాంతినగర్ మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గద్వాల్ జిల్లా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూని ఫామ్ , ట్రైటిల్స్ పాఠ్యపుస్తకాలు అందించలేదని, టీచర్లు, పారిశుద్ధ్య కార్మికులు కరువయ్యారని తదితర సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగామారిందని పేర్కొన్నారు.రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు పెండి ంగ్‌లో ఉన్నాయన్నారు.వెంటనే ప్రభుత్వం స్పం దించి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఆయా కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ క్యాదర్శి, బత్తలయ్య, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి శివ కృష్ణ, పీడీఎస్‌యూ మన్యం, హనుమేష్, ప్రవీణ్, వీర శేఖర్, నరసింహులు, హనుమంతు, రాజు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ , పీడీఎస్‌యూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చింది. అందులో భాగంగానే మండల కేంద్రంలో బుధవారం విద్యార్థులతో ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ తెలంగాణ యూని వర్సిటీల కమిటీ నాయకులు కుజురుద్దీన్, నారాయణ పేట జిల్లా సహాయకార్యదర్శి బీ.బాలు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో 24 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విద్యాసంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించలేదని వాపోయారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందిస్తామని హామీ ఇచ్చి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకు నోచుకో వడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు ఇప్పటివరకు విడుదల చేయక పోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట స్ఫూర్తితో పెద్దఎత్తున పోరాటం చేయాలని అందుకు పీడీఎస్‌యూ ముందుంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు కురుమూర్తి, చందు, మహి, నరేష్, శివ, చిన్న అంజి, ఇడిగి శివ, తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థలు బంద్‌లో భాగంగా ఉట్కూర్‌లో విద్యార్థులతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు శేఖర్ , నరేష్ ,అంబాదాస్ , మారుతి, భరత్, అంజి, రాము , నందు , వెంకటేష్, శివ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య అధ్యక్షత వహించగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ భాస్కర్, పీవై ఎల్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %ూణూఖ% జిల్లా నాయకులు అజయ్,రఘు,అనిత,రేణుక పల్లవి, పీ వై ఎల్ నాయకులు తిరుపతి, ప్రకాష్ రమేష్‌లు పాల్గొన్నారు.


ధన్వాడలో..


ధరూర్‌లో..


మక్తల్‌లో..


ఊట్కూర్‌లో..

విషజ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : జిల్లాలో మలేరియా తదితర విషజ్వరాల నియంత్రణ దిశగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ కేంద్ర కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా మలేరి యా, బోదకాలు, మెదడు వాపు, చికెన్ గున్యా ఇతరత్రా వ్యాధు లు వ్యాప్తి చెందుతాయని అన్నారు. పాఠశాలలు,వసతి గృహాలు, పరిశుభ్రతలు పాటించాలన్నారు. అంగన్వాడీ సెంటర్లలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచి నీటి ట్యాంక్ లను ఎప్పటికీ ఎప్పుడు శుభ్ర పరచలన్నారు. ఇంటి పరిసరాలు, ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములు, సంపు లపై మూత వేసి ఉంచాలని తెలిపారు. ప్రజలు దోమతెరలు వినియోగించాలని, నీటి నిలువ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ ఉపయోగించి దోమల వృద్ధిని అరికట్టాలని పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యాధులు ప్రబలినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు అవగాహన సదస్సులు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం ఎక్కువగా అస్వస్థతకు గురి అయిన ప్రాంతాలను గుర్తించాలన్నారు. అట్టి ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల లోనే ప్రసవాలు జరిగే టట్లు చూడాలన్నారు. న్యూట్రిషన్ కిట్స్ లను ఆసుపత్రులలో అందించాలన్నారు. ఈ నెల 20 వ తేదీ రోజు నులి పురుగుల నివారణ దినోత్సావం సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరల వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాటశాలల్లో ,అంగన్వాడీ కేంద్రాలు, బడి బయట పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. 1నుండి 2 సవత్సరాల పిల్లలకు సగం మాత్రలు వేయాలన్నారు. మిషన్ ఇంద్రదనస్సు కార్యక్రమంలో భాగంగా మిస్సడ్ , డ్రాపౌట్ 0-2 సవత్సరాల లోపు పిల్లలకు మూడు రౌండ్‌లలో వ్యాక్సినేషన్ చేయాలన్నారు. ఆసుపత్రులలో వసతుల పై డాక్టర్‌లతో అడిగితెలుసుకున్నారు. ఇంకా మెరుగైన వైద్యానికి కావలసిన సదుపాయాలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాం మనోహర్ రావు, డాక్టర్ శైలజ, డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డీఈఓ కన్యాకుమారి, రంగారావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, పావని, పద్మ నళిని, బలరాం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణకు కృషి చేయాలి ..

జిల్లాలో మాదకద్రవ్యల ఉత్పత్తి వాడకంపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లాస్థాయి ఎన్కార్డ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హల్లో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎస్పీ వెంకటేశ్వర్లు తో కలిసి కలెక్టర్ జిల్లాలో మాదక ద్రవ్యాల కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై డ్రగ్స్ చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు సమర్థవంతమైన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నార్కోటిక్స్, డ్రగ్స్ నివారించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలు గ్రామ స్థాయి కమిటీలతో పోలీసుల సహాయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్, సిగరెట్, గుట్కా వాటిపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు షీ టీమ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ మాట్లాడుతూ కృష్ణా మండలం కల్లూరి గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం నాలుగు కేసులు నమోదయాయని జిల్లాలో ఎక్కడ గంజాయి నిలువ ,సాగు లేదని తెలిపారు. జిల్లాలో నిరంతరం దాడులు నిర్వహిస్తున్నట్లు పోలీసులతో సమన్వయం చేసుకొని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డీవో రాంచందర్, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్ టి ఓ వీర స్వామి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీఎంహెచ్ ఓ డాక్టర్ రామ్ మనోహర్ రావు, జగదీశ్, రియాజ్ హు సేన్, రవి, నారాయణ రావు, నర్సింహ రెడ్డి , పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం


జోగులాంబగద్వాలలో..

జోగులాంబ గద్వాల : బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వైఎస్సార్ సర్కిల్‌లో బీఆర్ఎస్ గద్వాల టౌన్ ప్రెసిడెంట్ టీ. గోవింద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌పై ఎలాంటి వ్యా ఖ్యాలు చేసిన ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతి నిధులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రైతులకు సంక్షేమ పథకాలను అందిస్తూ భారత దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబర్ , కౌన్సిలర్ మురళి , పూడూర్ కృష్ణ, శ్రీను, నాగిరెడ్డి , జములమ్మ , ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ధర్మనాయుడు , తోటరా ముడు, ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్స్ జానకీ రాములు , కమ్మరిరాము, బీఆర్ఎస్ నాయ కులు నాగులు యాదవ్ , కురుమన్న, రిజ్వాన్ , సీతారా ములు , పవన్ యాదవ్, బీ.శంకర్ , వెంక టేష్ , హెూటల్ పరుశరామ్, మేదరి శివశంకర్, మోబిన్ అన్వార్ , ఓం ప్రకాష్ , భాను, వడ్డేకృష్ణ , వీరేష్ , నర్సింహ , ఆచారిగాంధీ , నర్సింహులు, శ్రీనివాస్ , రాజు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యాలను ఖండిస్తూ కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై మండల కేంద్రమైన ఉట్కూరులోని నారాయణపేట మక్తల్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరాశన వ్యక్తం చేశారు. అంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి , శివరామరాజు, నాసిర్ ఖాన్, మల్లికార్జున్ , కథలప్ప ,ఈ ర్షత్ ,మోహన్ రెడ్డి, కల్వ ల్ సమీ, వార్డ్ మెంబర్స్ సమీతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కోస్గి : మండలకేంద్రంలోని శివాజీ చౌరస్తాలో మహబూబ్‌నగర్ - తాండూర్ ప్రధాన రహదారిపై టీపీసీసీ చైర్మన్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను హేళన చేసేలా మాట్లాడిన వ్యక్తి పీసీసీ కావడం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దౌర్భాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రాజేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, రామకృష్టా రెడ్డి, వైస్ ఎంపీపీసాయిలు, శంకరయ్య, హన్మంతు, పోశప్ప, రాజశేఖర్, మోహన్, బుగ్గప్ప, వెంకట్ నర్సింహులు, రాజశేఖర్ రెడ్డి, దేవా ,వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్,మండల సమన్వయ సమితి అధ్యక్షులు మండ్ల చిన్నయ్య,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, సింగిల్ విండో డైరెక్టర్లు,మండల నాయకులు దండు అయ్యన్న, డాక్టర్ వెంకటేశ్వర్ రావు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.


కోస్గిలో..


నర్వలో..


ఊట్కూర్‌లో..

సంకల్ప రథయాత్రను జయప్రదం చేయండి

జోగులాంబ గద్వాల : జిల్లా కేంద్రంలో ని స్థానిక కేఎల్ఐ క్యాంప్ లోని పీజేపీ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎన్సిసి శ్రీనివాస రావు బుధవారం రథయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తాహసీల్దార్ రవి చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో జూలై 16 నుంచి చేపడుతున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు తెలంగాణ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్ రాజ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్య నిర్వహక ఇంజనీరు విజయ్ కుమార్ రెడ్డి,టిఎన్జీఓ భీమన్న, బీజాపూర్ ఆనంద్, సీపీయస్ నాయకులు రాష్ట్ర సహా అధ్యక్షుడు విష్ణు, జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్ కుమార్,చంద్రశేఖర్ ఎంటిపిఎ,కరణం నగేష్ , కరీం, సల్మాన్ రాజ్,బద్రునిష బేగం,అర్పిత , విశ్వనాథ్,ప్రభాకర్ రెడ్డి,సుధారాణి , మస్తాన్, జయన్న,బలరాం,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలేవి : టీపీసీసీ సభ్యులు

కోస్గి : మున్సిపాలిటీ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నాలాలపై నిర్మించిన అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోవడంలో అలసత్యం ఎందుకు వహిస్తున్నారని టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జు రాములు అన్నారు. బుధవారం శివాజీ చౌరస్తాలోని మహబూబ్నగర్- తాండూర్ ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మేనేజర్ శంకర్‌నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు రమేష్ , మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, యువజన అధ్యక్షులు టెంటు నరసింహ, కౌన్సిలర్లు భాను నాయక్,ఇద్రిస్, నాగులపల్లి నరేందర్, గిరి ప్రసాద్ రెడ్డి, ఆసిఫ్, మేడి వెంకటయ్య, హరీష్, సుధాకర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, విద్యాసాగర్, బాల్రాజ్, వెంకటయ్య అంజలయ్య పాల్గొన్నారు.

బాలింతలు, గర్భిణులకు అవగాహన

ఊట్కూర్ : ఊట్కూరు బి సబ్ సెంటర్ పరిధిలో బాలింతలు, గర్భిణులకు రెండు సంవత్సరాల లోపు పిల్లల పెరుగుదల లోపం దాన్ని ఎలా అధిగమించాలనే దానిపై వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు ఐరన్ ఫోలిక్ మాత్రలు ఏ విధంగా తీసుకోవాలి ఎప్పుడు తీసుకోవాలి అనే విషయంపై ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ , పర్యవేక్షకులు నరసింహులు , ఆరోగ్య కార్యకర్త కవిత, అంగన్వాడీ కార్యకర్త జ్యోతి , ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెకు మద్దతు

ఊట్కూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీ ఎస్పీ జిల్లా నాయకులు, వాలంటరీ రిటైర్డ్ ఎంఈఓ లక్ష్మీనారాయణ అన్నారు. మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంనాటికీ ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలను ఆదుకోవాలి : బోర్ల శివాజీ

ఊట్కూర్ : ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నా పద్మశాలీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా నాయకులు బోర్ల శివాజీ కోరారు. బుధవారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లో పద్మశాలీ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.అంతకుముందు మండలంలోని పగడిమారి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యంగలి కృష్ణ మీనస్, ఏర్పుల మనోహర్, భోగం లక్ష్మీనారాయణ, యంగలి శ్యామ్ రావు , విఠోబ, గోరంట్ల ఆనంద్, యంగలి రేణుక, యంగలి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సీడ్ పత్తి రైతులకు పరిహారం చెల్లించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

జోగులాంబ గద్వాల : సీడ్ పత్తి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం వీవీ నరసింహ అధ్యక్షతన జరిగినది . ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి హాజరై మాట్లాడారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జీకే ఈద్ అన్న జిల్లా నాయకులు వివి నరసింహ భీమారాయుడు బత్తలయ్య మల్లయ్య నబి రాముడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ

మల్దకల్ : మండలంలోని శేషంపల్లి గ్రామానికి చెందిన బుగ్గారెడ్డి శేషంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రూ.11 వేలతో ప్రత్యేకంగా బెంచీలను తయారు చేయించి బుధవారం సర్పంచ్ ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా దాతను సర్పంచ్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్. విజయమోహన్ రెడ్డి, టీ.శశిధర్ రెడ్డి,సీఆర్పీ పరుమన్న,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.